### ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి



మాట్లాడుతున్న ఆర్డీవో గోపిరామ్

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 17 : రాబోవు శాసనసభ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరామ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నిర్వహణపై రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాలనుసారంగా నియమ నిబంధనలపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించినా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శైలేంద్రకుమార్, నాయబ్ తాసీల్దార్ రాములు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

లింగాల,అక్టోబర్ 17 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 18న మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీపీ లింగమ్మ, ఎంపీడీవో గీతాంజలి మంగళవారం తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో అన్ని రికార్డులతో హాజరుకావాలని కోరారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

లింగాల, అక్టోబర్ 17 : మండల కేంద్రానికి చెందిన తిరుపతయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీసీ ఐక్య వేదిక సంఘం సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సాయంగా రూ.20వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో బీసీ ఐక్య వేధిక సంఘం మండలాధ్యక్షుడు రాజులు, సభ్యులు శివ, యాదయ్య, శ్రీను, జాని, తిరుపతయ్య, రవి, కృష్ణ, శివ, వెంకటేశ్ పాల్గొన్నారు.

### ఇసుక లారీ పట్టివేత..

ఊర్కొండ, అక్టోబర్ 17 : అనుమతులు లేకుండా ఇసుకలారీని పట్టుకున్న ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై లెనీన్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం పెట్రోలింగ్ చేస్తుండగా ముచ్చర్లపల్లి స్టేజి వద్ద మిడ్జిల్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న టిప్పర్ ఇసుక లోడుతో ఎలాంటి అనుమతులు లేకపోవడంతో కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

### 19న వాహనాల వేలం

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 17 : నిషేధిత నల్లబెల్లం, నాటుసారా తరలిస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వివిధ రకాల 14 వాహనాలను ఈనెల 19న వేలం వేయనున్నట్లు మంగళవారం ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ద్విచక్ర వాహనాలకు రూ.5 వేలు, ఫోర్‌విల్లర్‌లకు రూ.20వేలు డిపాజిట్ చేయాలని వేలంలో వాహనాలు దక్కని వారికి తిరిగి డిపాజిట్ డబ్బులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

### పత్తిరైతులు ఆధార్‌ను నమోదు చేసుకోవాలి

తిమ్మాజిపేట, అక్టోబర్ 17 : మండలంలో పత్తిరైతులు తమఆధార్‌ను అప్‌డెట్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,020 పొందాలంటే పారదర్శకత కోసం ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వేలిముద్ర, ఓటీపీ, ఐరీశ్ లాంటివి ఆధార్‌కు కలిగి ఉండాలని సూచించారు. ఆధార్ ప్రత్యామ్నాయంగా పాన్‌కార్డు, ఓటర్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంకుపాసుపుస్తకం ఉండాలని సూచించారు. పత్తిసాగు చేసిన రైతులు వెంటనే వీటిని సిద్ధం చేసుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన విప్



గోకుల్‌నగర్ చంద్రమ్మ పార్థీవదేహానికి నివాళులర్పిస్తున్న విప్ గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 17 : పట్టణంలోని 7వ వార్డులో మహబూబ్‌బీ, 6వవార్డు గోకుల్‌నగర్‌లో తొంబర్ల చంద్రమ్మ, పాత బజార్‌లో మోతిలాల్‌లు అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు వారి పార్థీవ దేహాలకు నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్నివిధాలుగా తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కౌన్సిలర్లు గడ్డం రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు బెల్లి బాలరాజు, పర్వతాలు, అమీనుద్ధీన్, ఖలీల్ బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బల్మూరులో..**

బల్మూరు, అక్టోబర్ 17 : మండలంలోని మహదేవపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మీసాల అర్జునయ్య కుటుంబాన్ని అచ్చంపేట ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మంగళవారం పరామర్శించారు. పార్టీ పరంగా అన్నివిధాలా ఆదుకుంటామని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు తిరుపతయ్య, భాస్కర్‌రెడ్డి, రాములు, శ్రీను, శివ, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

# వైభవంగా కొనసాగుతున్నదే వీశర న్నవరాత్రులు

అమ్రాబాద్, అక్టోబర్ 17 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అమరేశ్వరాలయంలో, దండోరా కాలనీలో దండోరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాల్లో మంగళవారం అన్నపూర్ణాదేవీగా అలంకరణలో భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు బతుకమ్మలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో అర్చకులు, మహిళలు, భక్తులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**అన్నపూర్ణా దేవీగా దుర్గామాత**

లింగాల,అక్టోబర్ 17 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మండపంలో మంగళవారం దుర్గామాత అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మండలంలోని అంబట్‌పల్లి, సూరాపూర్, బంజార కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపాల వద్ద బతుకమ్మ ఆటపాటలతో మహిళలు నృత్యాలు చేశారు.



అమ్రాబాద్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



బల్మూరు : చెన్నారంలో పూజలు చేస్తున్న భక్తులు



లింగాలలో అన్నపూర్ణదేవీగా..


**బల్మూరులో..**

బల్మూరు, అక్టోబర్ 17 : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణాదేవీగా మూడోరోజు భక్తులకు దర్శనం మిచ్చింది. మండలంలోని జీనుకుంట, గోదల్, మహాదేవపూర్, మంగళకుంటపల్లి, తుమ్మెన్‌పేట, కొండనాగుల, బల్మూరు, పోలిశెట్టిపల్లి గ్రామాల్లో అమ్మవారి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలను చేశారు. మండపం వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమలు చేశారు. రాత్రి సమయంలో భక్తులు భజనలు, నృత్యాలు చేశారు.

# ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. జిల్లాలో విస్తృత తనిఖీలు



బొకేను జడ్జి రాజేష్‌బాబుకు అందజేస్తున్న ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 17: తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30 వ తేదీన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలక్షన్ కమిషన్ సూచన మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో పోలీస్ యంత్రాంగం విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లాలో ఒకటి ఇంటర్ స్టేట్ చెక్‌పోస్ట్, ఐదు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్‌లను పెట్టి ఎటువంటి అక్రమ డబ్బు, బంగారం, మద్యం వంటివి రవాణా కాకుండా రోడ్డు మీద వచ్చే ప్రతి హనాన్ని తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే లిక్కర్, సారా వంటి మత్తు పానీయాలని సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వెహికిల్ చెకింగ్‌లో పట్టుబడినటువంటి డబ్బును,బంగారంకి ఎటువంటి కాగితాలు చుయించక పోతే వాటిని సీజ్ చేసి కేసులు చేస్తామని హెచ్చరించారు. 2018 ఎన్నికల్లో నేర చరిత్ర ఉన్న వారిని రోజు కొందరిని బైండోవర్ చేస్తున్నట్లు తెలపారు. 2023 ఎలక్షన్ సందర్భంగా రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సోమవారం ఉదయం 6 గంటల నుంచి ఈరోజు ఉదయం 6 గంటల వరకు నాగర్ కర్నూల్ జిల్లా మొత్తంలో ఇప్పటి వరకు 16 క్యాష్ సీజ్ కేసులు చేసి 8,70,630/- క్యాష్ నీ సీజ్ చేసినట్లు చెప్పారు. 12 లిక్కర్ కేసులు చేసి, 95.86 లిటర్స్ మద్యంని సీజ్ చేశామన్నారు. 66.5 లీటర్ సార , 29.30 లీటర్ల బీర్లు విలువ రూ.38,553 ఒక గన్‌నీ స్వాధీనం చేసుకున్నారు. అలాగే 21 కేసులు చేసి 80 మందిని బైండోవర్ చేశామని ఎస్పీ తెలిపారు.

**జడ్జిని కలిసిన ఎస్పీ ..**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 17: నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబును మంగళవారం నూతన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కలిశారు. ఈసందర్భంగా మర్యాపూర్వకంగా పూలతొట్టిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు.